ఇళ్లముందే చెత్త, మురుగు

- ఇందిరమ్మకాలనీలో మౌలిక వసతులు కరువు
- సీసీరోడ్లు, డ్రైనేజీలు లేక అవస్థలు
- పట్టించుకోని అధికారులు



ముందుకు కదలని మురుగునీరు



ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

ఇల్లంతకుంట: మండలంలోని ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని కందికట్కూర్ శివారులో 2009లో 200 పైగా లబ్ధిదారులకు స్థలాలు ఇవ్వగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. కాలనీలో రెండు ప్రధాన దారులు, అంతర్గత రోడ్లు ఉన్నాయి. రెండు ప్రధానదారుల్లో సీసీరోడ్లు నిర్మించినా అంతర్గత రోడ్లలో సీసీరోడ్లు నిర్మించకపోవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఇళ్ల ముందే మురుగునీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో దోమలు వృద్ధి చెంది పలు రోగాలబారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోయి, ఇళ్లచుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో రాత్రయిందంటే విష పురుగులు వస్తున్నాయని భయాందోళన చెందుతున్నారు. తమ కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ప్రజలు కోరుతున్నారు.

డ్రైనేజీ నిర్మించాలి



కాలనీలో డ్రైనేజీలు నిర్మించకపోవడంతో మురుగునీరు ఇళ్లముందు నిలిచి దుర్వాసన వస్తోంది. వెంటనే సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలి.
– జంగటి రాములు

విష పురుగులు వస్తున్నాయి



కాలనీలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరగాయి. దీంతో విష పురుగులు, పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. ప్రతీ సంవత్సరం కాలనీ ప్రజలు పాముకాటుకు గురవుతున్నారు. ఏళ్లగా సమస్యలు పరిష్కరించడం లేదు. – గౌరవేణి జ్యోతి

ప్రభుత్వం హామీలు అమలు చేయాలి



ఎల్లారెడ్డిపేట: బాకీ కార్డులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ముస్తాబాద్ : బాకీ కార్డులను చూపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు బందారపు బాల్‌రెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, బాద రమేశ్, దొనుకుల కల్యాణ్, నేవూరి వెంకటనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ అనసూయ, నాగరాణి, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు అఫ్సర్ ఉన్నీస పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఎన్నికల్లో ఎన్నో హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో కాంగ్రెస్ బాకీ కార్డులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు విడుదల చేశారు. కాంగ్రెస్ బాకీపడ్డ హామీలపై ప్రజలు నిలదీయలన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, కల్వకుంట్ల గోపాల్‌రావు, అక్కరాజు శ్రీనివాస్, జానబాయి, కొమ్ము బాలయ్య, సర్వర్, సంతోష్‌రావు, భరత్, స్వామి, మనోహర్, రేనుక, సావిత్రి, స్వర్ణ, రాజమల్లు, రాజు, పూస బాలయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సిరిసిల్ల: పట్టణంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని 'సెస్' అధికారులు మంగళవారం తెలిపారు. సాయినగర్ 11 కేవీ ఫీడర్ మెయింటనెన్స్ కారణంగా బుధవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలోఅంతరాయం ఉంటుందన్నారు. పట్టణంలోని నెహ్రూనగర్, సుభాష్‌నగర్, విద్యానగర్, గీతానగర్, ఎమ్మెల్యే గెస్ట్ హౌజ్, వెంకట్రావునగర్, గాంధీనగర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్ 11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ మధుకర్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీపూర్, అంకుషాపూర్, పాపయ్యపల్లె గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

బీడీ కార్మికుల ఇంటి స్థలాలకు హద్దులు చూపాలి



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న బీడీ కార్మికులు

చందుర్తి: మండలకేంద్రంలోని బీడీ కార్మికుల ఇంటి స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, వారి స్థలాలకు హద్దులు ఏర్పాటు చేయాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు మంగళవారం మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మాజీ ఎంపీపీ పెంటయ్య మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం గ్రామ శివారులో 504 సర్వే నెంబర్ భూమిలో 30 మంది బీడీ కార్మికులకు రెండు గుంటల చొప్పున ప్రభుత్వం పట్టాలిచ్చిందని, హద్దులు చూపకపోవడంతో రైతులు ఆక్రమిస్తున్నారన్నారు. ఇప్పటికైనా హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. బీడీ కార్మికులు విమల, అమృత, జమున, గంగవ్వ, దేవేంద్ర, శాంతవ్వ, కళావతి, తదితరులున్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి



కోనరావుపేట: కనగర్తిలో వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

చందుర్తి: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య అన్నారు.మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో బాలికలకు వ్యక్తిగత శుభ్రత, రక్తహీనతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. కస్తూర్బా ప్రత్యేకాధికారి కల్పన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు భూజ్యోతి, అనసూయ, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కొలనూర్ ఉన్నత పాఠశాల, కనగర్తి ప్రాథమిక పాఠశాలలో పోషకాహారం ఆవశ్యకతపై విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కనకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సునీత, పద్మ, మధుర ఉపాధ్యాయులు రాధారాణి, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం రక్తహీనతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రుద్రంగి జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు గడప వేణు, అంగన్‌వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు
సిరిసిల్లక్రైం: జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్‌డే సందర్భంగా ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ మహేశ్ బీ.గితే తెలిపారు. పోలీసుల త్యాగాలు, ప్రతిభను ప్రతిబింబించేలా 3 ఫొటోలు లేదా 3 నిమిషాల నిడివిగల షార్ట్ ఫిల్మ్‌లు 22న సాయంత్రంలోగా జిల్లా పోలీస్ కార్యాలయ పీఆర్వోకి అందజేయాలని సూచించారు. వివరాలకు 87126 56431 నంబర్లో సంప్రదించాలన్నారు.

• 18న జిల్లాస్థాయి యోగా పోటీలు
సిరిసిల్ల అర్బన్: తెలంగాణ యోగా అసోసియేషన్ అనుమతితో జిల్లాస్థాయి జూనియర్స్ యోగాపోటీలు ఈనెల 18 శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ నాయకులు ఉప్పుల శ్రీనివాస్, దేవన్న, అశోక్ తెలిపారు.

• ప్రతిష్ఠాత్మకంగా బాలోత్సవ్ – 2025
సిరిసిల్లటౌన్: బాల కళాకారుల్లో ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఏటా జరుపుతున్న బాలోత్సవాలు ఈ ఏడాది కూడా ప్రతిష్ఠాత్మకంగా జరుపుతున్నట్లు ఉత్సవ నిర్వాహకులు నక్క అశోక్ తెలిపారు. సిరిసిల్ల లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 15న సిరిసిల్లలో నిర్వహిస్తున్నామన్నారు. గ్రూప్, సోలో డ్యాన్స్ పోటీల్లో పాల్గొనే కళాకారులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు.

• ప్రసాదాల తయారీకి తిప్పలు
వేములవాడ: రాజన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ప్రసాదాలు అందించేందుకు సిబ్బంది తిప్పలు పడుతున్నారు. అరకొర వసతుల మధ్య లడ్డూలు తయారు చేస్తూ ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఆలయ విస్తరణ పనుల నేపథ్యంలో ప్రసాదాల తయారీ భవనం కూల్చివేయడంతో తాత్కాలికంగా అన్నదాన సత్రంలో ప్రసాదాలు తయారు చేస్తున్నారు. త్వరలోనే భీమేశ్వర సదన్‌లోని ఓ గెస్ట్ హౌస్‌లోకి ప్రసాదాల తయారీని తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.

• పట్టణ డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు
బోయినపల్లి: జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం ఏఐసీసీ పరిశీలకులు శ్రీనివాస్ విమన్నేకు మంగళవారం గంగాధరలో జరిగిన సమావేశంలో దరఖాస్తు చేసుకున్నట్లు కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ తెలిపారు. బోయినపల్లిలో మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కొన్నేళ్లుగా కృషి చేసినట్లు తెలిపారు. తనకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని రవీందర్ కోరారు. ఏఎంసీ చైర్మన్ ఎల్లేశ్‌యాదవ్, మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమణారెడ్డి, మహేశ్‌రెడ్డి, వీసీ వినోద్‌రెడ్డి, జంగం అంజయ్య, వారాల నర్సింగం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, తదితరులు ఉన్నారు.

• రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు
ఎల్లారెడ్డిపేట: రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దని ఎస్సై రాహుల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మాట్లాడారు. ఎవరైనా ధాన్యం ఆరబెట్టి ప్రమాదాలకు కారణమైతే రైతులపై చర్యలు తప్పవన్నారు.

• క్షీరాభిషేకం
వేములవాడ: సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు మంగళవారం యూత్ కాంగ్రెస్ నాయకులు రాజన్న ఆలయం ముందు క్షీరాభిషేకం చేశారు.

• కిరాణ దుకాణాల్లో తనిఖీ
వీర్నపల్లి: మండలకేంద్రంలోని కిరాణా దుకాణాలను మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఇటీవల పలు గ్రామాల్లో గుడుంబా తయా రు చేస్తున్నారని, కిరాణ దుకాణాలనుంచే బెల్లం, ఇతర పదార్థాలను కొనుగోలు చేస్తున్నారన్న సమాచారంతో తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

• ఇసుక మేటలు తొలగింపు
వీర్నపల్లి: మండలకేంద్రంలోని కేజీబీవీకి వెళ్లేదారిలో తూకం ఒర్రెలో ఇసుక మేటలు ఉండటంతో తొలగింపుకు ఎస్సై వేముల లక్ష్మణ్, ఇన్‌చార్జి తహసీల్దార్ ముక్తార్ పాషా చేపట్టారు. ఇక్కడ ఆర్ఐ శివకుమార్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు ప్రశాంత్, సభ్యులు చందు, పోలీస్ సిబ్బంది వేణు ఉన్నారు.

• సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి
తంగళ్లపల్లి: సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న బోనాలకు సంబంధించి భూమి విషయంలో రూ.20 వేలు లంచం తీసుకుంటూ మంగళవారం ఏసీబీకి పట్టుబడిన సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని దివ్యాంగ సమితి జిల్లా నాయకుడు దొంతినేని చంద్రారావు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో భూస్వాముల వద్ద నుంచి లంచాలు తీసుకుని చిన్న, సన్నకారు రైతులను ఇబ్బందులకు గురిచేశాడని, సదరు సర్వేయర్ చేసిన అన్ని సర్వేలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

• షార్ట్ సర్క్యూట్‌తో మంటలు
వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురంలోని ఎయిర్‌టెల్ టవర్‌పై సోమవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చేలరేగాయి. స్థానికులు ఫైరింజన్‌కు సమాచారం అందించగా సిబ్బంది వచ్చి మంటలార్పినట్లు గ్రామస్తులు తెలిపారు.

• ఇసుక ట్రాక్టర్ పట్టివేత
చందుర్తి: కిష్టంపేట శివారులో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఏఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టుకున్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లికి చెందిన సద్దుల ఊరఫ్ పత్రి పవన్ అనే ట్రాక్టర్ యాజమాని అతని ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా, పంచుల సమక్షంలో ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పారిపోయిన వ్యక్తి మామిడిపల్లికి చెందిన పవన్‌గా గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై జిల్లెల్ల రమేశ్ తెలిపారు.

• పాన్‌షాపులో చోరీ
ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లి బస్టాండ్ వద్ద పాన్ షాపులో చోరీ జరిగింది. ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. గొల్లపల్లి గాంధీ విగ్రహం వద్ద సోమవారం రాత్రి షాపును మూసివేసి తాళంవేసి ఖరీఫ్ ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం షా పు వద్దకు రాగా తాళం పగులగొట్టి ఉంది. షాపులోని రూ. 10వేల విలువగల సిగరెట్స్ బాక్స్‌లు దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

సిరిసిల్లకల్చరల్: గుండె సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు అత్యవసరంగా ఉపయోగపడే సీపీఆర్ విధానంపై అందరూ అవగాహన పెంచుకోవాలని డాక్టర్ నాగార్జున అన్నారు. శివనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్యుకేషన్)లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కనకశ్రీ విజయ రఘునందన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సామల వివేకానంద, లెక్చరర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో మాస్టర్ ఎంఏ మన్నాన్

వేములవాడ: ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో రాజన్న సిరిసిల్ల ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నాన్ మంగళవారం తెలిపారు. గోదావరిఖని ఆర్సీవో క్లబ్‌లో ఈనెల 12న నిర్వహించిన పోటీల్లో అండర్–17 విభాగంలో వేములవాడ పట్టణానికి చెందిన విద్యార్థి భావివ్య, ఘర్షిత్, షఫీక్ బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. పవన్‌రాజ్, అనన్య, సూర్యప్రకాష్ సిల్వర్ మెడల్స్ సాధించారు. విజేతలను జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అజ్మీర్ రాందాస్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ..



సట్ట శ్రీజన్

బోయినపల్లి: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఈ నెల 16నుంచి 18 వరకు జరిగే ఎస్జీఫ్ అండర్–17 బాలుర రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని కొదురుపాక హైస్కూల్ విద్యార్థి సట్ట శ్రీజన్ ఎంపికైనట్లు హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఉషారాణి మంగళవారం తెలిపారు. ఇటీవల కొదురుపాకలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడిన శ్రీజన్ ప్రతిభ చాటగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

కరపత్రం ఆవిష్కరణ

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్లలో మంగళవారం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజ్జవేణు ఆధ్వర్యంలో జిల్లా మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న వేములవాడలోని గుమ్మి పుల్లయ్య భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా నాలుగో మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, హమాలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చుపల్లి శంకర్, సీపీఐ తంగళ్లపల్లి కార్యదర్శి సోమ నాగరాజు, బట్టు చంద్రం, బర్ల గంగయ్య, ఆకారపు ఎల్లయ్య, శ్రీనివాస్, ఎర్ర మల్లయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఫోక్ డాన్స్ పోటీలు



బహుమతులతో విద్యార్థులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని వెంకంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయి పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ ఆధ్వర్యంలో ఫోక్ డాన్స్ పోటీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా పది పాఠశాలల బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో మొదటి స్థానం టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ బాలికలు ఇల్లంతకుంట, రెండో స్థానంలో టీఎస్ఎంఎస్ మండేపల్లి, మూడో స్థానంలో జెడ్పీహెచ్ఎస్ వెంకంపేట విజేతలుగా నిలిచాయి. జిల్లా కోఆర్డినేటర్ వి.శైలజ, ఎంఈవో రఘుపతి, డీఎస్‌వో దేవయ్య, వేణు, గడ్డం శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణకట్ట నేలమట్టం



నేలమట్టమైన కల్యాణకట్ట

వేములవాడ: రాజన్న సన్నిధిలోని కల్యాణకట్ట మంగళవారం నేలమట్టమైంది. ఎంతో మంది చిన్నారుల పుట్టువెంట్రుకల వేడుకలకు, భక్తుల తలనీలాల సమర్పణకు నిలయమైంది. ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా తలనీలాలు తీసే కల్యాణకట్ట నేలమట్టం అవుతుండటంతో నాయీ బ్రాహ్మణులు, భక్తులు, స్థానికులు ఆసక్తిగా తిలకించి కల్యాణకట్ట సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

పారిశుధ్యం లోపం తలెత్తకుండా చూడాలి

రుద్రంగి: గ్రామాల్లో పారిశుధ్య లోపం తలెత్తకుండా చూడాలని డీఎల్‌పీవో వీరభద్ర అన్నారు. మంగళవారం రుద్రంగి జీపీలో తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. రికార్డులు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎంపీవో రాజేశంగౌడ్, కార్యదర్శి రాందాస్ ఉన్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ శివారులో ప్రతీ మంగళవారం నిర్వహించే గొర్రెల అంగడిని బురదలో నడుపుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు మార్కెట్‌లో రశీదులు ఇస్తూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. సంతలో మాత్రం కనీస వసతులు కల్పించడం లేదు. పండుగలు, శుభకార్యాలకు అవసర నిమిత్తం గొర్లను కొనుగోలు కోసం సంతకు వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : హరిందర్‌రెడ్డి
పంచాయతీ కార్యదర్శి, వెంకటాపూర్, సెల్: 8790223461

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు



తంగళ్లపల్లి: మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు శ్రీధర్ రావు

వేములవాడ: రాజన్న భక్తులకు ఆలయ ఆవరణలోనే దర్శన భాగ్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, ఆలయ అభివృద్ధిని ఏమాత్రం అడ్డుకోమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. మంగళవారం రాజన్న ఆలయ ప్రధాన ద్వారం వద్ద బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, ఎర్రం మహేశ్, పొన్నాల తిరుపతిరెడ్డి, లింగంపల్లి శంకర్, సంటి మహేశ్, రేగుల రాజ్‌కుమార్, మెరుగు లక్ష్మణ్, ఎన్నింటి హన్మండ్లు, వివేక్‌రెడ్డి, గుంటి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: రాజన్న ఆలయంపై ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవడం హర్షణీయమని అర్బన్ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ అన్నారు. మంగళవారం వేములవాడ అర్బన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాజన్న ఆలయంలో కోడె మొక్కులు ఆర్జిత సేవలు నిర్వహిస్తామని ప్రభుత్వం తెలపడం స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శంకర్, పర్శురాములు, లక్ష్మణ్, ప్రశాంత్, సంజీవరెడ్డి, మధు, హరీశ్, మల్లేశం తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల అర్బన్ : బీజేపీ రాజన్న ఆలయ అభివృద్ధికి బీజేపీ అడ్డుకాదని, పార్టీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నాయకులు మ్యాన రాంప్రసాద్, మోర రవి, సూరం వినయ్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: రాజన్న ఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనాలు కొనసాగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, మండల ప్రధాన కార్యదర్శి రాజు, కోస్ని వినయక్ యాదవ్, ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల ఆశీర్వాద్, పోకల శ్రీనివాస్, మహేందర్, జిందం నరేశ్, రాజు పాల్గొన్నారు.

రుద్రంగి: అభివృద్ధికి బీజేపీ ఆటంకం కాదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాజన్న గర్భగుడిలో యథావిధిగా ఆర్జితసేవలు, దర్శనాలు కొనసాగిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేశారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గండి శ్రీనివాస్, ట్రెజరర్ బాలకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, నాయకులు దశరథం, గడ్డం గణేశ్, నర్సింగరావు, గడ్డమీది రవి, నేవూరి కిషన్, బాసని దయానందం, అల్లూరి అశోక్ రెడ్డి, నర్సయ్య, గంగాధర్, గసికంటి వెంకటి, మోతె నితిన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రాజన్న ఆలయంలో దర్శనాల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా కౌన్సిల్ మెంబర్, మండల ప్రధాన కార్యదర్శి నరేశ్, పార్టీ పట్టణాధ్యక్షుడు గంట బాలకృష్ణాగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: రాజన్న ఆలయంలోనే భక్తులకు దర్శనాలు కొనసాగించాలని ఆందోళనలు చేపట్టినట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మాట్లాడారు. అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, పద్మ, మహేశ్, దీటి సత్తయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాజన్న ఆలయంపై ప్రభుత్వం నిర్ణయం హర్షణీయమన్నారు. మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు లింబాద్రి, బోడ వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల అడ్డగింత



ట్రాక్టర్‌లను అడ్డుకున్న రైతులు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లోని వాగులో ఇసుకకు రెవెన్యూ అధికారులు పర్మిషన్ ఇవ్వడంతో మంగళవారం రైతులు ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, వ్యవసాయ బావులవద్ద ఇసుక తీస్తే బావులు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. అధికారులు పట్టించుకుని ఇసుక పర్మిషన్ వేరే చోట ఇవ్వాలని కోరారు.

చిట్‌ఫండ్ పేరిట బెదిరింపులు



ఎల్లారెడ్డిపేటలోని ఓ ఇంటి వద్దకు వచ్చిన ఏజెంట్లు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో మంగళవారం ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్ కంపెనీ ఏజెంట్లు రుణాలు చెల్లించాలంటూ హంగామా చేశారు. అంతేకాకుండా రుణదాతకు సాక్షిగా సంతకం చేసిన వ్యక్తి ఇంటికొచ్చి మహిళలతో అసభ్యంగా మాట్లాడడంతో స్థానికులు తిరగబడ్డారు. వివరాలు.. మండల కేంద్రంలో పాల డెయిరీ నిర్వహించిన వ్యక్తి ఓ ప్రైవేట్ చిట్‌ఫండ్‌లో భారీ మొత్తంలో రుణం తీసుకున్నాడు. ఇందుకు నలుగురు వ్యక్తులను సాక్ష్యులుగా చిట్‌ఫండ్ పేపర్లపై సంతకాలు చేయించారు. రుణం తీసుకున్న కొద్ది రోజులకే రుణదాత ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ వ్యక్తి రుణానికి సంబంధించిన డబ్బు వసూలు చేసుకునేందుకు చిట్‌ఫండ్ కంపెనీకి చెందిన వ్యక్తులు మంగళవారం సాక్ష్యులుగా ఉన్న నలుగురు వ్యక్తుల ఇంటికి వెళ్లారు. డబ్బులు ఇవ్వాల్సిందేనంటూ కుటుంబ సభ్యులపై అసభ్యంగా మాట్లాడారు. దీన్ని గమనించిన చుట్టుపక్కల వారు ఏజెంట్లపై తిరగబడ్డారు. అదే సమయంలో పోలీసులు అక్కడికి రావడంతో ఏజెంట్లు వెళ్లిపోయారు. కొద్ది సమయం తర్వాత మళ్లీ ఏజెంట్లు మరో రుణదాతతో మాట్లాడి వారి లోన్ అమౌంట్ తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఎస్సై రాహుల్‌రెడ్డిని వివరణ కోరగా.. ఆర్థిక లావాదేవీల విషయంలో న్యాయపరంగా వెళ్లాలని సూచించినట్లు తెలిపారు. ఇళ్లపైకి వచ్చి బెదిరింపులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

డ్రంకెన్ డ్రైవ్

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారంలో మంగళవారం పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించా రు. ఏఎస్ఐ రా జ య్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.